TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 114 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.18.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## భారత ఎన్నికల సంఘంపై నమ్మకం పోతుందా?

**స్వతంత్ర భారతదేశంలో ఎప్పుడూ లేనంత విమర్శలు ఎదుర్కొంటున్న ఎలక్షన్ కమిషన్.! 2023 లో సవరణ చట్టం ఉద్దేశ్య పూర్వకంగా చేశారా? చేయాల్సిన అవసరం ఏమిటి? అని విశ్లేషకులు. అసలు ఏం జరిగింది.ఏమిటి చట్టం.**






హైదరాబాద్ అమృత్ తెలంగాణ నవంబర్ 17: దేశంలో ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమైన రాజ్యాంగ సంస్థ భారత ఎన్నికల సంఘం ఈ కమిషన్ సభ్యుల నియామక విధానంలో కేంద్ర ప్రభుత్వం 2023లో తీసుకొచ్చిన మార్పులు ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీశాయి. స్వతంత్ర ఎన్నికల వ్యవస్థను బలహీనపరచే విధంగా ఈ చట్టం ఉందని మాజీ న్యాయమూర్తులు, రాజ్యాంగ నిపుణులు, ప్రతిపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు చేశారు..

కొత్త చట్టం ఏమిటి?

Chief Election Commissioner and Other Election Commissioners (Appointment, Conditions of Service and Term of Office) Act, 2023" అనే చట్టం ద్వారా ఎలక్షన్ కమిషనర్ల నియామక ప్రక్రియను పూర్తిగా మార్చింది. ఇప్పటివరకూ సుప్రీంకోర్టు సూచించిన పద్ధతి ప్రకారం ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుడు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ నియామక ప్రక్రియను నిర్వహించేది. ఈ విధానం ఎన్నికల సంఘం తటస్థతను పటిష్టంగా నిలబెట్టడంలో కీలకపాత్ర పోషించిందని నిపుణుల అభిప్రాయం.

అయితే, కొత్త చట్టం ద్వారా ఈ కమిటీలోని ముఖ్యమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (CJI) స్థానాన్ని తొలగించారు, దాని స్థానంలో ప్రధాని ఎంపిక చేసిన ఒక కేంద్ర కేబినెట్ మంత్రిని చేర్చారు. దీంతో కమిటీలో ప్రభుత్వానికి రెండు ఓట్లు, ప్రతిపక్షానికి ఒక ఓటు మాత్రమే ఉండే విధంగా సమీకరణ మారిపోయింది. మార్చాల్సిన అవసరం ఏమిటి అని ప్రశ్నలు ఉత్పన్నం అయినప్పటికీ సమాధానం లేని ప్రశ్నలుగా మిగిలిపోయినవి.

నియామక కమిటీ –పూర్తిగా ప్రభుత్వ చేతుల్లోకి? కొత్త చట్టం ప్రకారం సెలెక్షన్ కమిటీలో సభ్యులు:

1. ప్రధాన మంత్రి
2. లోక్‌సభ ప్రతిపక్ష నేత
3. ప్రధాని సూచించిన కేబినెట్ మంత్రి

ఈ మార్పు వలన ఎలక్షన్ కమిషనర్, ముఖ్య ఎన్నికల కమిషనర్ తీసుకోవడం పూర్తిగా ప్రభుత్వ ప్రభావంలో ఉండే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎలక్షన్ కమిషన్ స్వతంత్రంగా పనిచేయాలి అన్న రాజ్యాంగ స్ఫూర్తికి ఇది విరుద్ధమని పలు రాజ్యాంగ అధ్యాపకులు అభిప్రాయపడ్డారు.

సెర్చ్ కమిటీ కూడా ప్రభుత్వ ఆధీనంలోనే

నియామకానికి ముందు పేర్లను ఎంపిక చేసే సెర్చ్ కమిటీకి కూడా అధిపతిగా కేంద్ర న్యాయశాఖ మంత్రి ఉంటారు. ఈ కమిటీ ప్రధానంగా 5 పేర్లను సెలెక్షన్ కమిటీకి సిఫారసు చేస్తుంది. అయితే చట్టం ప్రకారం సెలెక్షన్ కమిటీ ఈ జాబితా తప్పనిసరిగా అనుసరించాల్సిన అవసరం లేదు. ప్రభుత్వానికి అనుకూలమైన వ్యక్తిని నేరుగా కూడా ఎంపిక చేసే అవకాశం ఉంది.

అర్హతా నియమాలు కూడా ప్రభుత్వ అధికారులకు మాత్రమే అనుకూలంగా?

కొత్త చట్టం ప్రకారం CEC మరియు EC లుగా నియమించబడేవారు తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వంలో 'సెక్రటరీ స్థాయి' పదవి నిర్వహించిన వారు అయి ఉండాలి. దీనిపై కూడా విమర్శలు వచ్చాయి.

"ఎన్నికల నిర్వహణ అనుభవం ఉన్న అనేక వ్యక్తులు ఉన్నా, ప్రభుత్వ అధికారులకే ప్రాధాన్యత ఇచ్చేలా చట్టం మారింది" అని నిపుణులు వ్యాఖ్యానించారు.

ప్రజాస్వామ్యానికి ప్రమాదమంటూ ప్రతిపక్షం ఆందోళన

చట్టం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినప్పుడు కాంగ్రెస్, TMC, AAP వంటి పలు పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ప్రభుత్వం ఎన్నికల యంత్రాంగాన్ని తన ఆధీనంలోకి తీసుకునేందుకు "ప్రణాళికాబద్ధంగా" చర్యలు తీసుకుంటున్నదని ఆరోపించారు. రాజ్యసభలో ఈ బిల్లును పాస్ చేస్తుండగా ప్రతిపక్షం వాకౌట్ చేసింది.

నిర్ణయం తీర్పుగా మార్చబడిందనే భావన

సుప్రీంకోర్టు 2023 ప్రారంభంలో ఇచ్చిన తీర్పులో "ఎలక్షన్ కమిషన్ స్వతంత్రత కాపాడేందుకు CJI ఉండాలని" స్పష్టంగా సూచించింది. కానీ ప్రభుత్వం ఆ తీర్పును పరిగణలోకి తీసుకోకుండా, దానికి విరుద్ధంగా చట్టం తీసుకురావడం పట్ల న్యాయవర్గం అసంతృప్తి వ్యక్తం చేస్తోంది.

ఎన్నికల విశ్వసనీయతపై ప్రభావం

ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది.

ఎవరినైనా ప్రభుత్వం సూచనలతోనే ఎలక్షన్ కమిషన్ పదవిలోకి తీసుకొస్తే, భవిష్యత్తులో సంస్థ నిష్పక్షపాత స్వభావంపై అనుమానాలు రావచ్చని నిపుణులు హెచ్చరించారు.

"ప్రజల నమ్మకం దెబ్బతింటే ప్రజాస్వామ్యం నశిస్తుంది" అని మాజీ న్యాయమూర్తులు హెచ్చరిస్తున్నారు.

సుప్రీంకోర్టు స్పందన ఏమిటి?

కొత్త చట్టాన్ని సవాల్ చేస్తూ అనేక పిటిషన్లు దాఖలు చేయబడ్డాయి.కోర్టు వెంటనే చట్టాన్ని నిలిపివేయకపోయినా, "ఈ చట్టం రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామ్య స్వతంత్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది" అని వ్యాఖ్యానించింది.

అయితే తుది తీర్పు ఇంకా రావాల్సి ఉంది.ఎలక్షన్ కమిషన్ స్వతంత్రతను ప్రభావితం చేసేలా కనిపిస్తున్న ఈ కొత్త చట్టం దేశంలో తీవ్ర చర్చకు కారణం అవుతోంది. ప్రభుత్వ నియంత్రణ పెరిగిందని విమర్శలు, "స్వతంత్ర ఎన్నికల వ్యవస్థ అవసరం" అన్న పిలుపు మరింత బలంగా వినిపిస్తోంది.

ప్రజాస్వామ్యం బలపడాలంటే ఎన్నికల యంత్రాంగం రాజకీయ ప్రభావం నుంచి దూరంగా ఉండడం అత్యవసరం అని నిపుణుల అభిప్రాయం.

కొత్త చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత స్వతంత్ర భారతదేశంలో ఎన్నడూ లేనటువంటి తీవ్ర విమర్శలు భారత ఎన్నికల సంఘం ఎదుర్కొంటుంది, ప్రతిపక్ష నాయకులు ఓర్చోరి ఫేక్ ఓటర్ ఐడీల లక్షల కోట్లు చేరాయని తద్వారా ఓట్ చోరీ జరిగిందని ప్రెస్ మీట్ పెట్టి చెప్పడం దానికి ఎన్నికల సంఘం సరైనటువంటి విధానాలు తెలుపకపోవడం ప్రజల్లో పలు అనుమానాలకు దారి తీస్తోంది.

ఎవరెవరు వ్యతిరేకించారు?

సుప్రీంకోర్టు మాజీ జడ్జీలు ఇది రాజ్యాంగ స్వతంత్ర సంస్థలపై ప్రభుత్వ ప్రభావాన్ని పెంచుతుంది అన్నారు. CJIని తీసేయడం అనేది "స్వతంత్ర ఎన్నికల భావనకు ప్రమాదం" అన్నారు.

పలు ప్రతిపక్ష పార్టీలు "ప్రభుత్వం తనకు కావలసిన ఎలక్షన్ కమిషనర్‌ను పెట్టుకునే చట్టం ఇది" అన్నారు. రాజ్య సభలో ఈ బిల్లు పాస్ అవుతున్నప్పుడు చాలామంది వాకౌట్ చేశారు. ఎన్నికల నిపుణులు,NGOలు ఇది ఎన్నికల నిష్పక్షపాత స్వభావాన్ని దెబ్బతీస్తుంది అన్నారు.

సుప్రీంకోర్టు స్పందన

సుప్రీంకోర్ట్ ఈ చట్టాన్ని తక్షణం నిలిపివేయలేదు కానీ

"ఇది రాజ్యాంగ విలువలు, స్వతంత్రతపై ప్రశ్నలు లేవనెత్తుతుంది"అని గమనించింది.

బిల్లుపైపిటిషన్లు కొనసాగుతున్నాయి.

అమృత్ తెలంగాణ స్పెషల్ స్టోరీ.
(జర్నలిస్ట్) తేలుకంటి గంగాధర్

## దేశ ఐక్యతకు ప్రతీక సర్ధార్ వల్లభాయ్ పటేల్.

## బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.



వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి




నిర్మల్ జిల్లా నవంబర్ 17 అమృత్ తెలంగాణ ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్, 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన యూనిటీ మార్చ్ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుండి వివేకానంద చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియం లో నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు ప్రతీక వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. స్వాతంత్ర్యం నాటికి విచ్చనంగా ఉన్న భారత దేశ సుమారు 560 పైగా సంస్థానాలను ఏకం చేసిన ఘనత సర్ధార్ పటేల్, దన్నారు. గత పాలకులు ఎందరో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను బయటికి రాకుండా కప్పిపుచ్చారన్నారు. నిజాం రజాకర్ల అరాచక పాలన నుండి విముక్తి కలిగించి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన వల్లభాయ్ పటేల్ చరిత్రను నేటి సమాజం ఎప్పకి గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, చిన్నారెడ్డి, విలాస్, ఆర్డీవో రత్నా కళ్యాణి, తో పాటు జిల్లా బీజేపీ నాయకులు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ , సుంకరి సాయి బీజేపీ పట్టణ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీహార్‌లో లౌకికవాదుల ఓట్ల తొలగింపు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీహార్‌లో లౌకికవాదుల ఓట్లు తొలగించారని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. సోమవారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి అధ్యక్షతన ఓట్ చోరీకి నిరసనగా హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సర్ పేరుతో బీహార్‌లో ఓట్లు తొలగించారనీ, తెలంగాణలోనూ గతంలో అక్రమాలు జరిగాయని ఆయన తెలిపారు. సర్‌ను తెలంగాణలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తు న్నారని ఆరోపించారు. ఓట్ చోరీతో దేశ భవిష్యత్‌కు, ప్రజాస్వామ్యానికి ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్ర, హర్యానాలోనూ ఓట్ చోరీతోనే బీజేపీ గెలిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం బీజేపీకి అనుబంధ విభాగంలాగా పని చేస్తున్నదని విమర్శించారు. ప్రదాని మోడీ 12 ఏండ్ల పాలనతో సామాన్యులకు ఒరిగిందేమీ లేదనీ, బీహార్ అత్యంత వెనుకబడిన తర్వాత కూడా నితీష్ కుమార్ కు ఓట్లు ఎందుకు వేస్తారని ఆయన ప్రశ్నించారు. డీసీసీ ప్రక్రియలో తమ సలహాలు, సూచనలను ఏఐసీసీ పెద్దలు



తీసుకున్నారనీ, ఎప్పుడైనా పేర్లను ప్రకటించొచ్చని తెలిపారు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ నిజాయితీగా పని చేస్తూ పదవులను త్యాగం చేస్తే, మోడీ పదవులే పరమావధిగా భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. పార్టీలో పాత, కొత్తవారినీ అందరిని కలుపుకుని పోతున్నట్టు తెలిపారు. మక్కాలో జరిగిన బస్సు ప్రమాద ఘటన పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఇప్పటికే ఆయా కుటుంబాలకు సహకరించేందుకు వీలుగా హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదరు భాను చిబ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ ఇంచార్జ్ సయ్యద్ ఖాలీద్, టీపీసీసీ ఉపాధ్యక్షులు నీలిమ తదితరులు పాల్గొన్నారు. సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మరణించిన వారికి యూత్ కాంగ్రెస్ నివాళులర్పించింది.









# నిర్మల్ పట్టణంలో ఘనంగా యూనిటీ మార్చ్.

## పాల్గొన్న ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్, నిర్మల్, ముధోల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.










అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకొని నిర్మల్ పట్టణంలో సోమవారం సాయంత్రం యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్, నిర్మల్, ముధోల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్ లతో కలిసి పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ర్యాలీ ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు ఈ ర్యాలీ సాగింది. మార్గమధ్యంలోని వివేక్ చౌక్ లో గల స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ర్యాలీ అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సామూహికంగా జాతీయ గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకొని యూనిటీ మార్చ్ కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు. స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వివరించారు. అనేక రాజ్యాలుగా ఉన్న మన దేశాన్ని మొత్తం ఏకం చేశారని వివరించారు. నిజాం రాజ్యాన్ని కూడా హైదరాబాదులో స్వతంత్ర భారతదేశంలో వీలీనం చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ పటేల్ అని తెలిపారు నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్రం తర్వాత కూడా నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత దేశంలో కలపడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చోరువ మరువలేని తెలియజేశారు. దేశ ఐక్యత కోసం ప్రతిక్షణం పరితపించిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని చెప్పారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతలో ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యత స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత నేటితరం యువతపై ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశ సమైక్యత సమగ్రత కొరకు పాటుపడాలని చెప్పారు. స్వాతంత్రం అనంతరం తన చాతుర్యంతో రాజ్యాలన్నింటినీ ఏకం చేసి, దృఢమైన భారతదేశాన్ని రూపొందించాలని అన్నారు. అంతకుముందు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర సంగ్రామంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్ప పోరాటం చేశారని అన్నారు. స్వాతంత్రం తొలినాళ్లలో అనేక స్వతంత్ర రాజ్యాలను ఏకం చేసి సంపూర్ణ భారతదేశాన్ని స్థాపన చేశారని కొనియాడారు. భారత తొలి ఉప ప్రధానిగా, తొలి కేంద్ర హోం శాఖ మంత్రిగా దేశానికి ఎంతో సేవ చేశారని వివరించారు. దాదాపు 600 వరకు చిన్న, పెద్ద స్వతంత్ర రాజ్యాలను భారతదేశంలో వీలీనం చేశారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకల్యాణి, జిల్లా యూత్ ఆఫీసర్ శైలి బెల్లాల్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# జిల్లాలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన ఆన్‌లైన్ ఎంట్రీలు, ప్రత్యేక కార్యక్రమం 5.0, FRS తదితర విద్యా సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అవసరమైన అర్హతల నమోదు, ప్రత్యేక కార్యక్రమం 5.0 పురోగతి, పాఠశాల స్థాయి డేటా అప్‌డేట్లు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఎంట్రీలను వెంటనే ముగించాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అన్ని పాఠశాలలు నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి, సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎంఈఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సెక్టోరల్ అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణం నుంచి జగ్జీవన్ రామ్ చౌక్ వరకు వయోవృద్ధుల నడక ర్యాలీ

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణం నుంచి జగ్జీవన్ రామ్ చౌక్ వరకు వయోవృద్ధుల నడక ర్యాలీ నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి మిల్క ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో సీనియర్ సిటిజన్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు జిల్లా వయోవృద్ధుల సమాఖ్య సభ్యులు, సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది కలిసి ర్యాలీ లో పలు అవగాహన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి జే. శ్రీనివాస్, అధికారులు యశోద, జిల్లా సమైక్య అసోసియేట్ అధ్యక్షులు గంగాధర్, సభ్యులు దయాకర్ రెడ్డి, ఈ. ప్రకాష్, శ్యామ్ రాజ్ గౌడ్, ఆర్. కిషోర్, దేవన్న, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.




# సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామల దేవి, రాజేశ్వర్లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.


అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సందర్భంగా అధికారులు ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీపై వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్లు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు ,, పెన్షన్లు, ఉపాధి, భూభారతి సహా వివిధ విభాగాలకు చెందిన మొత్తం 82 దరఖాస్తులు అందాయని, వాటిని శాఖల వారీగా త్వరితగతిన పరిశీలించి పురోగతి వివరాలు దరఖాస్తుదారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చాప్రా, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులను నిట్ట నిలువునా దోచుకుంటున్న పంట కోత యంత్రాల యజమానులు..

**ఎకరం రెండు ఎకరాలు ఉన్న పంట పొలాల్లోకి వెళ్ళని యంత్రాలు....**
**ఎకరం రెండు ఎకరాలకు 5000 రూపాయలు ఇస్తేనే వస్తామంటున యంత్రాల యజమానులు......**
**ప్రకృతి విలయంతో ఒకపక్క అల్లాడుతున్న చిన్న కారు రైతులకు యంత్రాల యజమానులు గంటల రూపంలో కాకుండా గుత్త ఇస్తేనే వస్తామంటూ ఇబ్బందులు...... 5. 10 ఎకరాలు ఉంటేనే కోత కోస్తున్నారు అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్న చిన్న కారు రైతులు......**
**ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే పంట కోత యంత్రాలపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని**
**తహసిల్దార్ కు విన్నవించిన సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి:......**

నిర్మల్ జిల్లా కుబీర్నవంబర్ 17 అమృత్ తెలంగాణ కుబీర్ మండల కేంద్రంలో ఇతర రాష్ట్రాల నుండి పంట కోత యంత్రాలు వచ్చి వారి ఇష్టానుసారంగా రైతుల నుండి డబ్బులను దండుకుంటున్నారని, ఎక్కువ ఎకరాలు ఉన్న వారి పంట నుండి ధాన్యాన్ని తీస్తున్నారని, చిన్న కారు రైతులను పట్టించుకోకుండా వెళ్ళిపోతున్నారని లేదా అధిక మొత్తంలో డబ్బులను డిమాండ్ చేస్తున్నారని, వారు అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే వారి పంటను పట్టకుండా వదిలి వెళ్ళిపోతున్నారని, ఇలా వెళ్లిపోవడం వల్ల చిన్న కారు రైతులు తప్పనిసరి పరిస్థితులలో వారు అడిగినట్టు డబ్బులు ఇచ్చి, ,ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని, కాబట్టి ఇకపై ఇలా కాకుండా అంత పెద్ద భారీ వాహనాలు గ్రామంలోకి రాగానే మండల స్థాయి, గ్రామస్థాయి ప్రభుత్వ అధికారుల వద్ద అనుమతి తీసుకొని మొదటి నుండి చివరి వరకు గ్రామంలో ఉన్న ప్రతి రైతు వద్ద క్వింటాలకు ఒకే ధర తీసుకునేటట్టు చేయాలని, అంతేకాకుండా అగ్రామంలో అందరి ధాన్యం పట్టిన తర్వాతనే బయటకు వెళ్లేటట్టు చూడగలరని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి, కుబీర్ మండల తహసిల్దార్ శివరాం, కు విన్నవిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. సానుకూలంగా స్పందించిన తహసిల్దార్, తప్పకుండా రైతులకు న్యాయం జరిగేటట్టు ప్రయత్నం చేస్తామని హామీసన్న కారు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పద్మశాలి భూమన్న, బోడిగా వినయ్, అవనుర్వార్ దిగంబర్, ఇండోర్ నాగేష్, సన్న కారు రైతులు పాల్గొన్నారు.



కుబీర్ తాసిల్దార్ కు రైతులతో కలిసి వినతి పత్రం అందజేస్తున్న డాక్టర్ సపా పండరి,

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం, అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పొగమంచు తీవ్రత – వాహనాలు జాగ్రత్తగా డ్రైవ్ చేయండి: జిల్లా ఎస్పీఅశోక్ కుమార్

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 17: శీతాకాలం దృష్ట్యా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతుండటంతో ఉదయం, రాత్రి వేళల్లో రహదారులపై పొగమంచు అధికంగా ఏర్పడుతోంది. దీనివల్ల ముందున్న వాహనాలు స్పష్టంగా కనపడక ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అన్ని వాహనదారులు తప్పనిసరిగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచించారు.

వాహనదారులకు, ప్రజలకు పోలీసుల సూచనలు

1. పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు వాహన వేగం తగ్గించుకోవాలి, అవశ్యకమైతే రోడ్డు పక్కకు ఆపి పరిస్థితి మెరుగుపడిన తర్వాతే ప్రయాణం కొనసాగించాలి.
2. హెడ్‌లైట్లు, ఫాగ్‌లైట్లు ఆన్ చేసి ప్రయాణించాలి. హెడ్‌లైట్లు హై-బీమ్‌లో పెట్టకుండా లో-బీమ్‌లో ఉపయోగించాలి.
3. ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి. ఆకస్మికంగా బ్రేక్ వేయడం ప్రమాదాలకు దారితీస్తుంది.
4. పొగమంచు ఉన్నప్పుడు ఓవర్‌టేక్ చేయడం అత్యంత ప్రమాదకరం. ఎదురుగా లేదా పక్కన ఉన్న వాహనాలు స్పష్టంగా కనిపించనందున, ఓవర్‌టేక్ ప్రయత్నాలు తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చు.
5. పొగమంచు అధికంగా ఉన్న సమయంలో మీ వాహనాలను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ పార్క్ చేయకండి. ఒకవేళ రోడ్డు పక్కన పార్క్ చేయాల్సి వస్తే ఇండికేటర్లను ఆన్ చేయాలి. రోడ్ బే, పెట్రోల్ బంక్ వంటి సురక్షిత ప్రదేశాల్లో ఆగడం మంచిది.
6. రోడ్డుపై జీబ్రా లైన్లు, సైన్‌బోర్డులు కనిపించకపోవచ్చని గుర్తుంచుకొని అత్యంత జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి.
7. బైక్ రైడర్లు తప్పనిసరిగా హెల్మెట్, కార్ డ్రైవర్లు సీట్‌బెల్ట్ ధరించాలి.
8. పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు రెండు వైపులా చూసి, అవసరమైతే వాహనాలు పూర్తిగా ఆగేవరకు వేచి ఉండాలి.
9. హైవేలపై ప్రయాణించే వారు ముందుగానే వాతావరణ పరిస్థితులు తెలుసుకుని బయలుదేరాలి. 10. బస్సులు, లారీలు, ఆటోలు వంటి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు నడిపే డ్రైవర్లు మరింత జాగ్రత్తలు పాటించాలి.

“శీతాకాల రాత్రుల్లో పొగమంచు వల్ల దృష్టి తగ్గడం సహజం కానీ ప్రమాదాలు మాత్రం మన జాగ్రత్తలతో తప్పించుకోవచ్చు అని ప్రతి డ్రైవర్ ఓర్పు, అప్రమత్తత, నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలు కాపాడవచ్చు అని పై సూచనలు తప్పకుండా పాటించాలని ఎస్పి సూచించారు.


జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

# బెల్లూరి అయ్యప్ప సేవా సంఘం కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ పట్టణ సమీపంలోని బెల్లూరి అయ్యప్ప సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అభినందించారు. ఆదివారం రాత్రి వరకు జరిగిన ఎన్నికల్లో చాందా గణేష్ ప్యానెల్ విజయం సాధించగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతనంగా ఎన్నుకున్న అధ్యక్ష కార్యదర్శులతో పాటు నూతన కార్యవర్గానికి శాలువాలు కప్పి సన్మానించారు. సేవా సామాజిక దృక్పథ0 తో పాటు ఆధ్యాత్మిక భక్తి కార్యక్రమాల్లో అయ్యప్ప సేవా సంఘం ముందు వరుసలో నిలుస్తుందని అన్నారు. సంఘానికి తన వంతు చేయూతని కూడా అందిస్తానని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్.



కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 17: ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు నడిపించారని తెలిపారు. సోమవారం కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 35 మంది లబ్ధిదారులకు ?7,98,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మాతాశిశు మరణాలను తగ్గించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పౌష్టికాహార కిట్లను ప్రవేశపెట్టిందని ఆయన పేర్కొన్నారు.

## భర్తను చంపిన భార్య



మల్లాపూర్అమృత్ తెలంగాణ నవంబర్ 17 మల్లాపూర్ మండలం కొత్త దాం రాజ్ పల్లి గ్రామం ఇందిరమ్మ కాలనీలో అద్దె ఇంట్లో గత సంవత్సర కాలంగా నివాసం ఉంటున్న భూమేష్ 31, మెట్ పల్లి పట్టణం ఒక స్క్రాబ్ షాప్ ఓ పనిచేస్తున్నాడు.కొంత కాలంగా అతను పని చేసి వచ్చిన డబ్బులను ఇంటి ఖర్చులకు ఇవ్వకపోవడం భార్యను సరిగా చూసుకోక పోవడం,తరుచుగా వేదిస్తుండడంతో కోపంతో అతని భార్య విజయ తన తల్లితో కలిసి నిన్న 16-11-2025 రాత్రి సుమారు 10:00 గంటల సమయంలో భూమేష్ గొంతుకు చున్ని బిగించి ఊపిరాడకుండా చేసి హత్య చేసి , పడి చనిపోయినట్లుగా చిత్రీకరించి మృతదేహాన్ని ఇంటి బయట బోర్లా పొడుకోబెట్టారు ఈ ఘటనపై మృతుడు మేనల్లుడు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లాపూర్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## ఇరు వర్గాలను రెచ్చగొట్టేలా వాట్సాప్ నందు పోస్ట్ చేసిన వ్యక్తి పై మరియు గ్రూప్ అడ్మిన్ పై కేసు నమోదు - బోథ్ సీఐ డి గురు స్వామి

### శాంతిభద్రతల పరిరక్షణ జిల్లా పోలీసుల లక్ష్యం.
### మత విద్వేషాలు రెచ్చగొట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవు.

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బోథ్ పట్టణంలో బోథ్ డెవలప్మెంట్ ఫోరం అనే వాట్సప్ గ్రూపు లో ఇరు వర్గాలను రెచ్చగొట్టే లా పోస్ట్ చేసిన వ్యక్తి మరియు ఆ గ్రూపు అడ్మిన్ లపై బోథ్ పోలీస్ స్టేషన్ నందు 196, 353 BNS సెక్షన్లతో కేసు నమోదు చేయడం జరిగిందని బోథ్ సిఐ డి గురు స్వామి తెలిపారు. బోథ్ డెవలప్మెంట్ ఫోరం అనే వాట్సప్ గ్రూపులో రెచ్చగొట్టే మెసేజ్ పెట్టిన బొడ్డు శ్రీనివాస్ అనే వ్యక్తి మరియు ఆ గ్రూప్ అడ్మిన్ అయిన పాలిక్ రమేష్ అనే వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడినవని అన్నారు. సామాజిక మద్యమాలలో ఇరు వర్గాలను రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన వారిపై మరియు క్రిమినల్ కంటెంట్ వచ్చే ఏ మెసేజ్ పెట్టిన వారిపై మరియు ఆ గ్రూపుల అడ్మిన్ పై చర్యలు తీసుకోబడుతాయి అని హెచ్చరించారు. ప్రజలు సంయమనం పాటించాలని రెచ్చగొట్టేలా విద్వేషాలను పోస్ట్ చేసేలా ప్రవర్తించిన వారిపట్ల జిల్లా పోలీసులకు సమాచారం అందించాలని వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. విదేశాలలో ఉండి గ్రూపులలో పోస్టులు చేసిన వారిపై ఎల్ఓసి జారీచేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ఇతర దేశాలలో ఉండి ఇక్కడి గ్రూపుల నందు రెచ్చగొట్టేలా పోస్టులు చేసిన వారూ చట్టం దృష్టిలోనే తప్పించుకోలేరని తెలియజేశారు.




## ప్రధానోపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ వేసవి సెలవులలో పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కొరకు 03.06.2025 నుండి 13.06.2025 వరకు పనిచేసిన ప్రధానోపాధ్యాయులకు మరియు సిబ్బందికి సంపాదిత సెలవులు మంజూరు చేయవలసిందిగా తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ TUTF తరపున విజ్ఞాపన పత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో TUTF రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలచ్చిరామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జలంధర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గంగ్రత్ నారాయణ, నరేందర్ రెడ్డి, రాములు, రమేష్ రెడ్డి , కుర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# హలో మాల - చలో ఢిల్లీ


### -రాజ్యాంగ హక్కుల సాధన దళితుల ఐక్యత సభ విజయవంతం చేద్దాం.
### - జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్, మేడిఅంజయ్య

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 17: రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు నీరటిశ్రీనివాస్ అన్నారు. మాలల ఐక్యవేదిక అధ్యక్షులు తుంగ శివరాజ్ ఉపాధ్యక్షులు, జక్కుల. యాదగిరి సోమవారం కోనరావుపేట మండల అధ్యక్షులు, మందాల శ్రీనివాస్, ఆధ్వర్యంలో మండల, కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లిసుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మంగ. కిరణ్, ఉపాధ్యక్షులు, కిషోర్ మూలే కోనరావుపేట మండల ఉపాధ్యక్షులు ఎడ్ల. సుధాకర్, మాదాసు భూమయ్య కార్యదర్శి కురేరు బాబు, ప్రధాన కార్యదర్శి, నక్క పర్శరాములు, కోశాధికారి ఎరవెల్లి ప్రసాద్, గౌరవ సలహాదారు, కులేరు చంద్రయ్య చందుర్తి మండల అధ్యక్షులు ఆశీనిపర్తి యేసుకుమార్,భూడిద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## ఎస్పీ ఆఫీసులో గ్రీవెన్స్ డే.. బాధితులను సత్వర న్యాయం.

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 17: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మంది అర్జీదారుల సమస్యలను నేరుగా విని, సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని, ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు.



## కలెక్టర్ క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి.....





### కలెక్టర్ క్యాంపు కార్యాలయనీ కి శంకుస్థాపన చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డీ

నిర్మల్ జిల్లా నవంబర్ 17 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,భూమి పూజ చేసారు. రూ. 8.10 కోట్లతో 5.38 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే భవన నిర్మాణానికి భూమి పూజ చేసారు. అనంతరం భవన నిర్మాణానికి సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహించి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుకు సత్యం చంద్రకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, ఆఫీస్ సెక్రటరీ రాచకొండ సాగర్, ట్రెజరర్ అల్లం భాస్కర్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, నాయకులు తాజామాజీ కౌన్సిలర్లు సాదం అరవింద్, బిట్లింగ్ నవీన్, నరేందర్, శంకర్ పతి, శ్రీరామోజు నరేష్, జప ప్రసాద్, జుట్టు దినేష్, సాత్విక్, రంజిత్, గంజి రాజు, సుంకరి రాజేష్, బంటి, ఈర్ల విజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నిర్మల్ స్ఫూర్తి అధ్యక్షులుగా వాడే కార్ లక్ష్మణ్......

నిర్మల్ జిల్లా బైంసా నవంబర్ 17 అమృత్ తెలంగాణ హైదరాబాద్ ఐసీఐ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీమతి కె. మాధవి, హాంస్పైర్ ప్లాజా హొటల్, లక్డీకపూల్, హైదరాబాద్‌లో జరిగిన ప్రెసిడెన్షియల్ అకాడమీ కార్యక్రమంలో ప్రదానం చేశారు. ఈ అకాడమీ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వచ్చిన 200 మందికి పైగా ఐసీఐ, క్లబ్ ప్రెసిడెంట్లు పాల్గొన్నారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఐసీఐ సంయుక్తంగా నిర్వహించిన ఈ నాయకత్వ శిక్షణ కార్యక్రమంలో క్లబ్ గవర్నెన్స్, ప్రణాళికా రూపకల్పన, నాయకత్వ వికాసం మరియు సమర్థవంతమైన సేవా కార్యక్రమాలపై ప్రత్యేక శిక్షణ అందించారు. గత కొన్ని సంవత్సరాలుగా వడేకర్ లక్ష్మణ్, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, లైఫ్ స్కిల్స్ పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా సెమినార్లు, సామాజిక సేవా కార్యక్రమాలు, డ్రగ్ అవేర్నెస్, సైబర్ అవేర్నెస్ ప్రోగ్రాంలు సహా అనేక సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయడం జరిగింది. వడేకర్ లక్ష్మణ్ సేవాభావం, నాయకత్వ నిబద్ధత, సమాజ అభివృద్ధి పట్ల కృషికి ప్రతీకగా నిలుస్తున్నాయనీ కృతజ్ఞతలు తెలుపుతూ వడేకర్ లక్ష్మణ్, గురుజీ గంప నాగేశ్వర్ రావు కు, ఐసీఐ నేషనల్ ప్రెసిడెంట్ కె. మాధవి కి, ఎన్జిబి హెడ్ బోర్డ్ మెంబర్ శ్యామ్ రాథోడ్,కు మరియు తమ అందరి ఇంపాకియన్లకు ధన్యవాదాలు తెలిపారు. ఐసీఐ నిర్మల్ స్ఫూర్తి ప్రెసిడెంట్ వడేకర్ లక్ష్మణ్ కు ప్రతిష్టాత్మకమైన ఐసీఐ ప్రెసిడెన్షియల్ అకాడమీ సర్టిఫికేట్తో పాటు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నిర్మల్ స్ఫూర్తి అధ్యక్షులుగా అపాయింట్మెంట్ లెటర్ కూడా అందజేయడం జరిగింది. ఈ గౌరవాలను ఐసీఐ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీమతి కె. మాధవి, హాంస్పైర్ ప్లాజా హొటల్, లక్డీకపూల్, హైదరాబాద్‌లో జరిగిన ఐసీఐ ప్రెసిడెన్షియల్ అకాడమీ కార్యక్రమంలో ప్రదానం చేశారు. ఈ అకాడమీ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వచ్చిన 200 మందికి పైగా ఐసీఐ క్లబ్ ప్రెసిడెంట్లు పాల్గొన్నారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ / ఐసీఐ సంయుక్తంగా నిర్వహించిన ఈ నాయకత్వ శిక్షణ కార్యక్రమంలో క్లబ్ గవర్నెన్స్, ప్రణాళికా రూపకల్పన, నాయకత్వ వికాసం మరియు సమర్థవంతమైన సేవా కార్యక్రమాలపై ప్రత్యేక శిక్షణ అందించారు. గత కొన్ని సంవత్సరాలుగా వడేకర్ లక్ష్మణ్, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, లైఫ్ స్కిల్స్ పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా సెమినార్లు, సామాజిక సేవా కార్యక్రమాలు, డ్రగ్ అవేర్నెస్, సైబర్ అవేర్నెస్ ప్రోగ్రాంలు సహా వక్తలు అనేక సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయడం జరిగింది. అని వక్తలు అన్నారు



ఐ సి ఐ నేషనల్ ప్రెసిడెంట్ మాధవి, చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న వాడే కర్ లక్ష్మణ్,

# అశ్వారావుపేటలో 250 పేదల నివాసాలను నేలమట్టం చేసిన ప్రభుత్వ యంత్రాంగం

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండు చోట్ల ప్రభుత్వ భూమిలోని 250 పేదల నివాసాలను సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో రెవెన్యూ,పోలీస్,ఫైర్,విద్యుత్ శాఖల యంత్రాంగం మూకుమ్మడిగా ఐదు జేసీ బీ లతో నేలమట్టం చేసారు. దీంతో బాధితులు ఆందోళన, ఆర్తనాధాలతో అధికారుల ను ప్రాధేయపడి కాళ్ళ మీద పడినప్పటికీ కనీసం కనికరం కూడా చూపించకుండా అధికార యంత్రాంగం నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారు. ఆదివారం అర్ధరాత్రి సమయం లోనే స్థానిక సీపీఐ నాయకులు సలీం మరికొందరిని ముందస్తుగా అదుపులోకి తీసుకొని దమ్మపేట పోలీస్ స్టేషన్లో నిర్బంధించి,తెల్లవారుజామున నాలుగు గంటల సమయం లో పాల్వంచ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని డీఎస్పీ తో సహా సుమారు 200 మంది పోలీసులు ఈ నివాసాల తొలగింపులో పాల్గొన్నారు.

ఈ సమయంలో చంటి పిల్లల, వృద్ధులు,వికలాంగుల ఆర్తనాధాలతో ఆ ప్రాంతం మారు మోగిపోయింది. సర్వే నెంబర్ 1228 లో కెమీలాయిడ్స్ గెస్ట్ హౌస్ సమీపంలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిలో,అల్లి గూడెం మార్గంలోని ఎఫ్సీఐ గోడౌన్ లు దగ్గర మరో రెండు ఎకరాల భూమిలో సుమారు 250 మందికి పైగా కుటుంబాలు గత ఐదు సంవత్సరాలుగా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తునారు. గత కొన్ని రోజులు క్రితం ఈ భూమి ప్రభుత్వ భూమి అని,దీన్ని యంగ్ ఇండియా స్కూల్ ప్రభుత్వం కేటాయించిందని,అనధికారికంగా వేసిన గుడిసెలు తొలగించాలని తహశీల్దార్ ఫ్లెక్స్ ఏర్పాటు చేసి హెచ్చరించారు.

ఈ క్రమంలో పోలీస్ రెవెన్యూ అధికారులు ముందస్తు ప్లాన్ ప్రకారం అర్ధరాత్రి సమయంలో సీపీఐ నాయకులను అదుపులోకి తీసుకొని దమ్మపేట పోలీస్ స్టేషన్ లో నిర్బందించి యంత్రాలను తీసుకువచ్చి నిద్ర మత్తులో ఉన్న మా ఇళ్ల పై దాడి చేసి జేసీ బీ లతో నివాసాలు నేలమట్టం చేసారని పేదలు వాపోతున్నారు. ఈ చర్యతో 250 కుటుంబాలకు పైగా పేదలు రోడ్డు పాలయ్యారు.



పేదలకు ఇళ్ళు నిర్మించే వరకు పోరాటం - సీపీఐ జిల్లా కార్యదర్శి షా బీర్ పాషావేల ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని పరిశ్రమలు,వ్యవసాయ క్షేత్రాలుగా మార్చుకున్న ధనవంతులు ను వదిలేసి పేదలు గుడిసెలను కూల్చడం అన్యాయమని,ప్రజాస్వామ్యం రాజరికం మాదిరి వ్యవహరించడం సహించమని సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా హెచ్చరించారు. పేదలు నివాసాలు నేలమట్టం చేసిన విషయం తెలుసుకున్న ఆయన సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను ఓదార్చారు. వారికి మద్దతుగా ప్రెస్ మీట్ లో విలేఖర్లతో మాట్లాడారు. యంగ్ ఇండియా స్కూల్ కు ప్రత్యామ్నాయం స్థలం ఉన్నా పేదలు ఇళ్ళు కూల్చడం ఏమిటి అని ప్రశ్నించారు. పేదలకు ఇళ్ళు నిర్మించే వరకు పోరాటం చేస్తామని ప్రకటించారు.

## ఆత్మకూరులో ముదిరాజ్ మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ

ఆత్మకూర్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు గ్రేటర్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బండి సారంగపాణి, గ్రేటర్ వరంగల్ నగర అధ్యక్షుడు బయ్య స్వామి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ మండల కేంద్రంలోని ముదిరాజ్ బంధువులతో కలిసి గోడపత్రిక (వాల్ పోస్టర్) ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల నవంబర్ 21న జరగనున్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామం, మండల, జిల్లా కేంద్రాలలో జెండా పండుగ నిర్వహించి జెండా ఎగురవేయాలని, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం చైర్మన్ గుండెబోయిన బిక్షపతి, బాబు భయ్యా, భయ్యా సుధాకర్, భయ్యా రాజు (మాజీ ఎంపిటిసి), బయ్యా భిక్షపతి, భాషబోయిన సాగర్, భాషబోయిన సదానందం, భాషబోయిన ఐలయ్య, గుండెబోయిన అశోక్, గుండెబోయిన శ్యామ్, భయ్యా వినయ్, భయ్యా కుమార్, భయ్యా రవి, కుక్కల రఘుపతి, కుక్కల రమేష్, బోయిన సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి.....




సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ నవంబర్ 17 అమృత్ తెలంగాణ నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్ పట్టణం, నిర్మల్ రూరల్, మామడ, దిలావర్ పూర్, నర్సాపూర్, సోన్, లక్ష్మణచందా మండలాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పంపిణీ చేశారు . వివిధ అనారోగ్య కారణాలవల్ల ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన వారు సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వై.ఎస్.ఆర్. కాలనీ సమస్యలపై స్పందించిన అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

## - కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు

నిర్మల్ నవంబర్ 17 ( అమృత్ తెలంగాణ) నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్. కాలనీలో శనివారం 15 వ తేదీన నిర్వహించిన ' లిజాడు చలావ్ యాత్ర'లి లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు వెలుగులోకి వచ్చాయి. జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్‌తో కూడిన పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి మౌలిక వసతుల లోపాలు, పారిశుద్ధ్య సమస్యలను పరిశీలించారు. కాలనీలో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ లేమి, చెత్త సేకరణ లోపాలు, వరద నీటి ముంపు సమస్యలు తీవ్రంగా ఉన్నాయని స్థానికులు ఆప్ నాయకులకు వివరించారు. మురుగునీరు నిల్వ కారణంగా మలేరియా, డెంగ్యూ వ్యాధులు విస్తరిస్తుండగా, ఇప్పటికే సుమారు 20 మంది నివాసితులు ఈ రోగాలతో బాధపడుతున్నట్లు తెలిపారు. ఈ అంశాలను ఆప్ నాయకులు ప్రజావాణి ద్వారా అధికారులు దృష్టికి తీసుకెళ్లగా, జెసి గారు వెంటనే స్పందించి,



అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ కు వినతిపత్రం అందజేస్తున్న అమ్ ఆద్మీ పార్టీ నాయకులు

వై.ఎస్.ఆర్. కాలనీ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జనరల్ సెక్రెటరీ సిహెచ్ వినోద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ట్రెజరీ అబ్దుల్ సాదిక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వసంతరావు పాల్గొన్నారు

# పాఠశాల డైనింగ్ హాల్‌లోకి కుక్కలు..



వీర్నపల్లి :అమృత్ తెలంగాణ: వీర్నపల్లి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో సిబ్బంది మరియు ఉపాధ్యాయుల నిర్లక్ష్య వైఖరిపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిమ ఫౌండేషన్ నిర్మించిన 400 మంది కూర్చునే సామర్థ్యం గల డైనింగ్ హాలులో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తుండగా, కుక్కలు వారి మధ్యలో సంచరించాయి. ఆ కుక్కలు విద్యార్థుల ప్లేట్లలోని అన్నాన్ని తింటుండడంతో, విద్యార్థులు భయంతో భోజనం చేయాల్సిన దుస్థితి నెలకొంది. కుక్కలు హాలులో తిరుగుతూ, విద్యార్థుల ప్లేట్లలో అన్నం తింటున్నా మధ్యాహ్న భోజన నిర్వాహకులు, వర్కర్లు, ఉపాధ్యాయులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడం విడ్డూరంగా ఉందని తల్లిదండ్రులు అంటున్నారు. సుప్రీంకోర్టు కుక్కలపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా, అధికారులకు పట్టింపు లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

# ఖమ్మంలో జరిగే సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

యాదగిరిగుట్ట :అమృత్ తెలంగాణ: డిసెంబర్ 26వ తారీఖున ఖమ్మంలో జరిగే సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చెయ్యాలి అని కార్యకర్తలను సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్ కోరారు. సోమవారం, యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గ్రామ శాఖ సమావేశం నమిల సంజీవ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్నదని నాటి నుండి నేటి వరకు అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. దేశ స్వాతంత్రం కొరకు అదేవిధంగా తెలంగాణలో జరిగినటువంటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నిర్వహించినటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచంలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డదని ఆ పోరాటాలలో 4500 మంది కమ్యూనిస్టుల త్యాగాలతో 10 లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు పంచినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీని అన్నారు. ఇంత చరిత్ర కలిగిన పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శాఖా కార్యదర్శి కాటం శ్రీకాంత్, మండల కార్యవర్గ సభ్యులు సుబ్బురు నరసయ్య, నమిల సంజీవ, ర్యాకల సాగర్, రాకల మహేందర్, సుబ్బూరు కరుణాకర్, కళ్ళేపల్లి మల్లేష్, రమేష్, కాటం మల్లుస్వామి, ఆర్ మల్లుస్వామి, కరుణాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాలల రణభేరి మహాసభ ను విజయవంతం చేయాలి.మాల మహానాడు నిర్మల్ జిల్లా.



నిర్మల్ నవంబర్ 17 ( అమృత్ తెలంగాణ ) మాలల రణభేరి మహా సభ ను విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు అన్నారు . ఈ సందర్భంగా టీఎన్జీవో సంఘ భవన్ లో మాలల రణభేరి మహాసభ వాల్ పోస్టర్ లను, కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ ఈ నెల 23 న హైదరాబాద్ సరూర్ నగర్ మైదానం లో జరిగే మాలల రణభేరి మహాసభ నీ జిల్లా లోని మాల మహానాడు నాయకులు సంఘ సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలని అన్నారు, జిల్లా కన్వీనర్ కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ వర్గీకరణ వలన మాల సమాజం విద్యా ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతుందని అందుకు మాలలు అందరూ సభకు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. నాయకులు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వెలుమల ప్రభాకర్, ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు జె. లక్ష్మణ్, ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షుడు డి. రాములు, నిర్మల్ బుద్ధ విహార కమిటీ గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ సానే, మహిపాల్ ప్రభుదాస్, పురుషోత్తం, బోర శ్రీనివాస్, కొంతం శ్రీనివాస్, బోర శ్రీధర్, రావులగంగన్న,అనంతరావు దుర్గే తదితర మాలసంఘం నాయకులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి..

భువనగిరి : అమృత్ తెలంగాణ: భువనగిరి పట్టణంలోని హౌజింగ్ బోర్డ్ కాలనీ 10వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం గల్లీలలో పైప్ లైన్ వేయడానికి తోవ్వడం జరిగింది. 10 రోజులు అవుతున్న నేటికి పనులు పూర్తి చేయలేదు. తవ్వి పైప్ లైన్ వేశారన్నారు. మీకు ఇష్టముంటే పైప్ లైన్ కలుపుకోండి లేకుంటే లేదు అని చెప్పడంతో ఇంటి యజమానులు 3000 ఖర్చుపెట్టి పైప్ లైన్ డ్రైనేజీలో కలపడం జరిగిందన్నారు. తవ్వినప్పుడు మున్సిపల్ నల్ల పైపులు కూడా డ్యామేజ్ అవ్వడంతో ప్రతి ఇంటికి రూ.2000 ఖర్చుపెట్టి నల్ల కలెక్షన్లు సొంతంగానే తీసుకోవడం జరిగిందన్నారు. తవ్విన మట్టి తీయకపోగా మ్యాన్ హోల్ పై కవర్ వేయకపోవడంతో విపరీతమైన దోమలు పెరిగిపోతున్నాయన్నారు. ఇంటి లోపలికి వెళ్లాలన్న వృద్ధులు చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారన్నారు. గల్లీలో చెత్త బండి రావడం లేదు త్రాగడానికి నీళ్లు సప్లై చేసే మినరల్ వాటర్ ఆటో రావడం లేదన్నారు. వాహనాలు ఇంటి నుండి దూరంగా పెట్టి రావడం తో వాహనాలు పోతాయని భయం ఉందన్నారు. హౌసింగ్ బోర్డ్ లో నిత్యం దొంగతనాలు జరుగుతూనే ఉంటాయన్నారు.

# పిట్ట గోడ ఎక్కిన మస్త్ మస్త్ జవానీ



మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. అందానికి అందం ప్రతిభతో యువతరం హృదయాలను గెలుచుకున్న బ్యూటీ అనన్య పాండే. బాలీవుడ్ లో నటవారసురాలిగా ఆరంగేట్రం చేసినా ఒక్కో సినిమాతో నటిగా పరిణతి చెందుతూ ఇప్పుడు సౌత్ లోను ఫాలోవర్స్ ని సంపాదించుకుంది. దేవరకొండ సరసన పాన్ ఇండియన్ మూవీ ఫ్లాపైనా కానీ, అనన్యకు క్రేజ్ తగ్గలేదు. సౌత్ నుంచి ఈ బ్యూటీని మరిన్ని ఆఫర్లు వరించనున్నాయి.. కానీ దానికి కొంత సమయం పట్టొచ్చు. మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. ఏడాది ప్రచారానికి కోటి పైగా అందుకుంటోందని సమాచారం. ఇప్పుడు అలాంటి ఒక బ్రాండ్ ప్రచారంలో భాగంగా పిట్టగోడ ఎక్కి ఫోజులిచ్చింది. టైట్ ట్రాక్ ధరించి పిట్టగోడపై ఈ సన్నజాజి ఇచ్చిన ఫోజ్ ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. అనన్య ఫ్యాన్స్ ఈ ఫోటోగ్రాఫ్ ని వైరల్ గా షేర్ చేస్తున్నారు. అయ్యేదెప్పుడు బాస్! బ్రింజాల్ ట్రాక్ లో అనన్య ఒంపు సొంపులు ఒక రేంజులో ఎలివేట్ అయ్యాయంటే బోయ్స్ కితాబిచ్చేస్తున్నారు. ఇక కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇటీవలే విడుదలైన కేసరి చాప్టర్ 2లో అనన్య పాండే నటనకు మంచి పేరొచ్చింది. బ్రిటీషర్ల పాలనలో జలియన్ వాలాబాగ్ దురంతం అనంతరం జరిగిన కోర్ట్ రూమ్ సన్నివేశాల్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపించారని ప్రశంసలు కురుస్తున్నాయి. కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ ఈ సినిమాని వీక్షించి ఇప్పుడు రివ్యూ ఇవ్వడం ఆసక్తి ని కలిగిస్తోంది. అక్షయ్ కుమార్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషించారు.

# థై స్లిట్ గౌనులో నటి -క్లూజీవ్ భంగిమ

మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. కానీ రూహీ మోడలింగ్ లో రాణించినంతగా సినిమాలతో రాణించలేదన్నది వాస్తవం. కింగ్ ఫిషర్ క్యాలెండర్ గర్ల్ గా ఫోటోషూట్లతో పాపులరైన రూహీ, ఆ తర్వాత బాలీవుడ్ లో మాధుర్ భండార్కర్ అటుపై వరస చిత్రాల్లో నటించింది. కానీ ఏవీ ఆశించిన సక్సెస్ ని ఇవ్వలేదు. .అయ్యేదెప్పుడు బాస్! చాలా కాలం తర్వాత టాలీవుడ్ లో మోసగాడు చిత్రంతో అడుగుపెట్టింది. రూహీ ఇప్పటికీ హిందీ, తెలుగు చిత్రాల్లో నటించాలని కలలు కంటోంది. కానీ ఆశించిన అవకాశాలేవీ వరించలేదు. రూహీ వెబ్ సిరీస్ లు, మ్యూజిక్ ఆల్బమ్స్ లోను నటించింది. కానీ ఇటీవల ఈ అవకాశాలు కూడా లేవు. ప్రస్తుతానికి మోడలింగ్ అసైన్ మెంట్స్ తో కాలం నెట్టుకొస్తున్న ఈ బ్యూటీ ఇన్ స్టా అభిమానులకు నిరంతర ట్రీట్ ని కొనసాగిస్తోంది. తాజాగా రూహీ రెడ్ హాలి లుక్ ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. థై స్లిట్ ఫ్రాక్ లో రూహీ



రకరకాల భంగిమల్లో చెలరేగిపోయింది. తాజా ఫోటోషూట్ లో ఎక్స్ క్లూజివ్ థై స్లిట్ ఎలివేషన్ కి చెందిన ఫోటోగ్రాఫ్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. అందాల రూహీ ఈ భంగిమలో చాలా హాలి గా, స్పెషల్ గా ఉందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. రూహీ 2023లో సోషల్ కరెన్సీ అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్ట్ గురించిన ఎలాంటి సమాచారం రాలేదు.

# కథ విన్నప్పుడే ఆ విషయం ఫిక్సయ్యా

అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని, అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ శ్రీనిధి శెట్టి. కెజిఎఫ్1, కెజిఎఫ్2 సినిమాలతో మంచి ఫాలోయింగ్ సంపాదించిన శ్రీనిధి ఇప్పుడు టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో శ్రీనిధి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో శ్రీనిధి మీడియాతో మాట్లాడి పలు విషయాలను షేర్ చేసుకుంది. .అయ్యేదెప్పుడు బాస్! కెజిఎఫ్, కెజిఎఫ్2, ఇప్పుడు హిట్3 మూడూ సినిమాలూ హింసతో కూడుకున్నవేనని, కానీ తాను మాత్రం చాలా సాఫ్ట్ అని, వయొలెన్స్ ను తాను వద్దనుకున్నా, వయొలెన్స్ తనను వద్దనుకోవడం లేదని, అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని,



అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. ఈ సినిమా కథ విన్నప్పుడే యాక్షన్ సినిమా అని అర్థమైందని, అప్పుడే ఈ సినిమాకు ఏ సర్టిఫికేట్ వస్తుందని అర్థమైందని, ఈ విషయంలో నానితో ఏ సర్టిఫికేట్ మూవీ చేయడానికి నీకు 16 ఏళ్లు పట్టింది కానీ నేను నాలుగో సినిమాతోనే ఈ ఫీట్ ను సాధించానని చెప్తుంటానని శ్రీనిధి తెలిపింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com